క్లౌడ్ బరస్ట్ అంటే ఏమిటి?

మేఘ విస్ఫోటనం అంత ఈజీ కాదంటున్న నిపుణులు

- గతంలో మేఘమథనం వంటి చర్యలు విఫలం
- వాతావరణంలో మార్పుతోనే గోదారి ఉత్పాతమని వెల్లడి

(ఖమ్మం నుంచి కె.శ్రీనివాసరెడ్డి)

"క్లౌడ్ బరస్ట్ (మేఘ విస్ఫోటనం) అనే కొత్త పద్ధతి ఏదో వచ్చింది. దీని వెనుక ఏదో కుట్రలున్నాయని చెబుతావున్నరు.. అది ఎంత వరకు కరెక్టో తెలియదు.. కానీ, ఇతర దేశాల వాళ్లు కావాలనుకొనే మనదేశంలో అక్కడక్కడ క్లౌడ్ బరెస్టులు చేస్తా ఉన్నరు. గతంలో ఒకసారి కశ్మీర్ దగ్గర లేహ్‌లో, ఆ తర్వాత ఉత్తరాఖండ్‌లో చేశారు. ఈ మధ్య గోదావరి పరివాహక ప్రాంతంలో చేస్తున్నరని మనకు గ్లూమీ గ్లూమీగా వచ్చినటువంటి సమాచారం. ఏమైనప్పటికీ వాతావరణంలో సంభవించేటటు వంటి మార్పుల వల్ల ఇటువంటి ఉత్పాతాలు వస్తా ఉంటాయి.. కాబట్టి ఈ సందర్భంలో మనం ప్రజలను కాపాడుకోవాల్సి ఉంటది." అంటూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు భద్రాచలంలో ఆదివారం చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. స్థానిక ఐటీడీఏలో ఏర్పాటు చేసిన గోదావరి వరదల సమీక్ష -2022లో ముఖ్యమంత్రి వరద ఉత్పాతాన్ని క్లౌడ్ బరస్టు కుట్రగా అనుమానం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అసలు క్లౌడ్‌బరెస్టు సాధ్యాసాధ్యాలపై సందేహాలు నెలకొన్నాయి. దీనిపై ఖమ్మం ఎస్‌ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్ర విభాగం ప్రధాన అధ్యాపకులు డాక్టర్ నర్సింగ్ శ్రీనివాసరావు విశ్లేషించారు.

క్లౌడ్ బరస్టు వెనుక...?

ఒక నిర్దిష్ట ప్రదేశంలో భారీగా వర్షం.. ఒక ధారలా పడి కాసేపట్లో భారీ వరదలు ఉత్పన్నమైతే అది క్లౌడ్ బరెస్టు ప్రభావంగా భావించొచ్చు. ఆ వరదలకు ఒక్కోసారి సొరంగాల వంటివి కూడా ఏర్పడతాయి. సాధారణంగా వర్షం గంటకు 70 మి.మీ పడితే భారీ వర్షంగా భావిస్తాం. క్లౌడ్ బరస్టు జరిగినప్పుడు మాత్రం అది గంటకు 100 మి.మీ కంటే ఎక్కువగా కుండపోతగా కురుస్తుంది. ఇవి ఎక్కువగా పర్వత ప్రాంతాల్లో చోటు చేసుకుంటాయి. పైకి వెళ్లిన నీటి ఆవిరి లిక్విడ్‌గా మారి గాలి వాటాన్ని బట్టి సంభవిస్తుంటాయి. అయితే ఇవి ఫలానా చోటే నిర్దిష్టంగా సంభవిస్తాయని మాత్రం చెప్పలేము. దీని వల్ల వచ్చే వరదలకు ఇండ్లు పునాదులతో సహా కొట్టుకుపోతాయి. ఆ మధ్య ఉత్తరాంచల్‌లో వచ్చిన క్లౌడ్ బ్లాస్టింగ్‌ను అవలాంచ్ (హిమపాతం)గా తేల్చారు. ఇవి ఎక్కువగా హిమాచల్‌ప్రదేశ్, తదితర కొండ ప్రాంతాల్లో చోటుచేసుకుంటాయి. పెహల్‌గామ్, ఉత్తరాంచల్, అరుణాచల్ ప్రదేశ్‌లో ఇటువంటి వర్షాలు చోటు చేసుకున్నాయి.

నిర్దిష్ట ప్రదేశంలో క్లౌడ్ బరస్టు చేయలేం...

కృత్రిమంగా క్లౌడ్ బరస్టు చేయవచ్చా.. అంటే చేయవచ్చు. కానీ ఎంపిక చేసిన చోట వర్షం పడటం అసాధ్యం. మేఘాల్లోకి కార్బన్‌డయాక్సైడ్, సోడియం క్లోరైడ్, మరీ ముఖ్యంగా సిల్వర్ అయోడైడ్ పంపుతారు. దీనివల్ల మేఘాలు చల్లగా మారి 20-30 కి.మీ విస్తీర్ణంలో వర్షాలు పడుతాయి. గంటకు 10 సెం.మీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఈ కృత్రిమ మేఘ విస్ఫోటనం వికటించే అవకాశాలే ఎక్కువ. గతంలో బెంగళూరులో వర్షాల కోసమని సిల్వర్ అయోడైడ్‌ను పంపారు. ఆ రుతుపవనాల ప్రభావం చెన్నైపై పడిందని పరిశీలకుల మాట. భూతలం నుంచి వెయ్యి మీటర్ల ఎత్తులో గాలి వేగం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి రుతుపవనాలు మనం ఎంపిక చేసుకున్న చోట సంభవిస్తాయని చెప్పలేం.

మేఘమథనం కూడా ఇటువంటిదే...

తక్కువ వర్షపాతం ఉన్న చోట మేఘ మథనం వంటివి చేస్తుంటాం. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి, రఘువీరారెడ్డి వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు రూ.100 కోట్లు వెచ్చించి కర్నూల్ వంటి చోట మేఘ మథనం ద్వారా కృత్రిమ వర్షం కోసం ప్రయత్నాలు జరిగాయి. కానీ అదో విఫలయత్నమే అయ్యింది. ఇప్పటికీ దీనిపై అనేక ఆరోపణలు ఉన్నాయి. వాతావరణంలో చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలే ఈ ఉత్పాతాలకు కారణం కానీ మేఘ విస్ఫోటనం (క్లౌడ్ బరస్ట్) వంటివి అంత ఈజీగా సక్సెస్ కావు. అయినా మనం ఎంచుకున్న చోట సంభవించవు. వాతావరణంలో మార్పులే వరదలకు ప్రధాన కారణం.





నల్లటి మేఘాలు కమ్ముకున్న ఆకాశం

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆదివారం సుందర దృశ్యం కనువిందు చేసింది. సాయంకాలం ఆకాశంలో నల్లటి మేఘాలు కమ్ముకొని గ్రామస్తుల చూపులను ఆకట్టుకున్నాయి. మేఘాలు భూమిని తాకుతున్నట్టు కనిపించిన చక్కటి దృశ్యం 'నవతెలంగాణ' కెమెరాకు చిక్కింది.

మహిళలపై దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

నవతెలంగాణ-తుర్కయంజాల్

మహిళలపై జరుగుతున్న లైంగికదాడులు, వేధింపులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపల్ మన్నెగూడ క్రాస్‌రోడ్‌లోని వీఎన్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో రంగారెడ్డి జిల్లా ఐద్వా విస్తృతస్థాయి సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు విజయ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో ప్రతిరోజూ ఏదో ఒక చోట మహిళలపై అనేక రకాలుగా దాడులు, లైంగిక వేధింపులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పక్క ఉపాధి లేక, మరోపక్క నిత్యావసర సరుకులు ధరలు ఆకాశానికి అంటుతుంటే మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కేరళ, తమిళనాడులో ప్రభుత్వం రేషన్ ద్వారా 14 రకాల వస్తువులను ఇస్తున్నారని, తెలంగాణలో కూడా అటువంటి విధానాలను అమలు చేయాలని కోరారు. ప్రతి మహిళకు పొదుపు సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు, రెండు పడకల ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా సమాజం పట్ల అవగాహన పెంచుకుని అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి సుమలత, శ్రామిక మహిళ నాయకురాలు కవిత, నాయకులు విజయ, కె.శారద, మమత, సంధ్య, ఉమా, లక్ష్మి, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో సేవాకార్యక్రమాలు చేయండి : బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కోవిడ్ సమయంలో మాదిరిగానే ప్రతి ఒక్కరూ తెగించి బాధితులకు సేవ చేయాలని బీజేపీ కార్యకర్తలకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు జిల్లా అధ్యక్షులతో వరద ప్రాంతాల్లో పరిస్థితి, సహాయ కార్యక్రమాలపై బండి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

విద్య, ఉపాధి, హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమం

- సెప్టెంబర్ 8 నుంచి 11 వరకు రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు : ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

విద్య, ఉపాధి, హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలు చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 8న జిల్లా కేంద్రంలో వికలాంగుల చట్టాలు సంక్షేమ పథకాలపై రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ 9-11తేదీల్లో రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు జరుగుతున్నాయన్నారు. వీటికి 33 జిల్లాల నుంచి 500 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ప్రభుత్వ పథకాలు వికలాంగులకు సక్రమంగా అందడం లేదన్నారు. రాష్ట్రంలో 20లక్షల మంది వికలాంగులు ఉన్నారని అన్నారు. వీరి సంక్షేమం పట్ల చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న అవేవీ వికలాంగులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 2014 నుంచి రాష్ట్రంలో 12 లక్షల ఆసరా పింఛన్లు రద్దు చేశారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆసరా పింఛన్లు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న సీఎం పెండింగ్‌లో ఉన్న ఆసరా పింఛన్లు ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు. నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 40 శాతం వైకల్యం కలిగిన వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఇండ్లు లేని వికలాంగులకు డబుల్ బెడ్రూంలు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మివేయడం ద్వారా వికలాంగులకు రిజర్వేషన్స్ దక్కకుండాపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను మార్చాలని ప్రయత్నిస్తుందని అన్నారు. నేషనల్ పాలసీ ముసాయిదాపై దేశ వ్యాపితంగా విస్తృతంగా చర్చించాలని డిమాండ్ చేశారు. హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జే.దశరథ్, కార్యదర్శి అర్ శంకర్, కోశాధికారి సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

మీ బాధలు నాకు తెలుసు అందుకే వచ్చా.....

ముంపు ప్రాంతాల్లో గవర్నర్ విస్తృత పర్యటన

- బాధితులతో మాట్లాడిన తమిళి సై

నవతెలంగాణ-అశ్వాపురం

'మీ బాధలు నాకు తెలుసు.. అందుకే మీ ప్రాంతాల్లో పర్యటించేందుకు వచ్చా'నని తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందరరాజన్ అన్నారు. ఆదివారం ఆమె భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం గోదావరి ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత హైదరాబాద్ నుంచి రైల్వే మార్గంలో మణుగూరు చేరుకుని నేరుగా గౌతమినగర్ కాలనీలోని శబరి అతిథి గృహానికి చేరుకున్నారు. అక్కడి నుంచి పాములపల్లిలోని ముంపు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్‌కేటీ ఫంక్షన్ హాల్‌లోని పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరదబాధితుల ప్రాంతాల్లోని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, అందుకే తాను పర్యటనకు వచ్చినట్టు తెలిపారు. అక్కడి నుంచి చింతిర్యాల కాలనీ గ్రామాన్ని ఆమె సందర్శించి ముంపునకు గురైన ప్రాంతాలను పరిశీలించారు. తర్వాత గౌతమి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి హాజరయ్యారు. అక్కడ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కిట్లతోపాటు మందులను బాధితులకు అందజేశారు. అదేవిధంగా పునరావాస కేంద్రంలోని బాధితులకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎవరూ అధైర్య పడొద్దని, ప్రభుత్వం అన్ని విధాల తమకు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఆమె వెంట జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఉన్నారు.

గవర్నర్‌ను అవమానించడం రాజ్యాంగ ఉల్లంఘనే

9 శాతానికిపైగా గిరిజన రిజర్వేషన్లు బీజేపీతోనే సాధ్యం : ఈటల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న గవర్నర్ తమిళిసైకి రాష్ట్ర ప్రభుత్వం కనీస భద్రత కల్పించకపోవడం, ఎస్పీ, కలెక్టర్ లేకపోవడం రాజ్యాంగ ఉల్లంఘననే అని బీజేపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. రాజ్యాంగ పరిరక్షకురాలైన గవర్నర్‌ను అవమానించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. గిరిజనులకు జనాభా శాతానికి అనుగుణంగా 9 శాతానికిపైగా గిరిజన రిజర్వేషన్లు తమ పార్టీతోనే సాధ్యమనీ, రాష్ట్రపతిగా ద్రౌపది ముర్మా గెలిచిన తర్వాత ఆమె చేతుల మీదుగా తీసుకొస్తామని హామీనిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీఎల్పీనేత రాజాసింగ్, ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్‌కు ఆదివాసీలు, మహిళల పట్ల కనీస గౌరవం లేదని విమర్శించారు. గిరిజనులు, ఆదివాసీలకు పోడు పట్టాలివ్వకుండా వారిపై ఫారెస్టు అధికారులతో దాడులు చేయించడం దారుణమన్నారు. మోడీ సర్కారుపై కేసీఆర్ మాటలన్నీ పచ్చి అబద్ధాలన్నారు. ఎఫ్‌ఆర్‌బీఎం చట్టం అన్ని పార్టీల పాలిత రాష్ట్రాలకు ఒకేలా ఉంటుందనే కనీస సోయి కూడా లేదా? అని ప్రశ్నించారు. పలు అంశాల ఆధారితంగా పన్నుల ఆదాయం కేటాయింపు 15వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా పంపిణీ జరుగుతుందనీ, కేంద్ర ఇష్టమొచ్చినట్టు పంచడానికి వీలులేదని గుర్తుచేశారు. ఉపాధి హామీ చట్టం నిధుల దుర్వినియోగంపై సోషల్ ఆడిటింగ్ కోసం కేంద్ర బృందాలు వస్తుంటే దాన్నీ వివాదాస్పదం చేయడం దారుణమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శ్మశాన వాటికలు, పంచాయతీ కార్యాలయాలు, మహిళా సంఘాల భవనాలు, రోడ్లు, హరితహారం కార్యక్రమం ఇలా అన్నీ నరేగా మెటీరియల్ కాంపోనెంటివ్ నిధుల కిందనే జరుగుతున్నాయని నొక్కిచెప్పారు. కేసీఆర్ మాటల్లో విశ్వసనీయత లేదని విమర్శించారు. రాష్ట్రంలో జరిగిన పంట నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర మంత్రులు వస్తారనీ, తప్పకుండా తెలంగాణకు సాయం చేస్తామని హామీనిచ్చారు. రాజాసింగ్, రఘునందన్‌రావులతో కలిసి ముంపు ప్రాంతాల్లోని బాధితులను నేరుగా వెళ్లి కలుస్తామన్నారు. తెలంగాణను కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారనీ, పుట్టే ప్రతి బిడ్డపైనా రూ.1.25 లక్షల అప్పు ఉందని వివరించారు.

వచ్చే రెండ్రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు

- ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వానలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే రెండ్రోజుల పాటు ఎక్కువ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు, కొన్ని జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన సంచాలకులు కె.నాగరత్న తెలిపారు. ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల్, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశమున్న నేపథ్యంలో ఆ జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది. గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో ఆకాశం మేఘావృతమై ఉంటుంది. పలు ప్రాంతాల్లో తేలికపాటి, అక్కడక్కడా మోస్తరు వర్షం పడొచ్చు. ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు రాష్ట్రంలో 600కిపైగా ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. మంచిర్యాల్ జిల్లా బెల్లంపల్లిలో అత్యధికంగా 61.8 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయింది. బంగాళాఖాతంలో ఒడిశా - పశ్చిమబెంగాల్ తీరంలో అల్పపీడనం స్థిరంగా కొనసాగున్నది. ఈ అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతున్నది.

'తెలుగు ఫోక్'లో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల గీతాలు..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భక్తులు మహంకాళి ఆలయానికి పోటెత్తారు. ఈ నేపథ్యంలో లష్కర్ (సికింద్రాబాద్)కేగాక తెలంగాణకే ప్రత్యేకమైన ఉజ్జయిని మహంకాళి బోనాల విశిష్టతను, ప్రాముఖ్యతను వివరిస్తూ 'తెలుగు ఫోక్' అనే యాప్ పలు గీతాలను రూపొందించి విడుదల చేసింది. జానపద, దైవభక్తి గీతాల రూపకల్పనలో ఇప్పటికే ఈ యాప్ తన ప్రత్యేకతను చాటి చెప్పిన విషయం విదితమే. తాజాదనం, అప్‌డేట్‌తో కూడి, మధ్యలో ఎలాంటి ప్రకటనలు, అడ్వర్టైజ్‌మెంట్ల గొడవ లేకుండా ఈ యాప్ ఉజ్జయిని మహంకాళి బోనాల పాటలను శ్రోతలకు నిరంతరంగా అందిస్తూ వారిని భక్తిపారవశ్యంలో ముంచెత్తుతున్నది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ గాయకులు పాడిన పాటలను, దైవ సంబంధిత గీతాలను ఎప్పటికప్పుడూ జనానికి అందిస్తూ తనదైన శైలిలో దూసుకుపోతున్న 'తెలుగు ఫోక్' యాప్‌ను ఇప్పటికే అనేక వేల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఇప్పుడు వారందరూ మహంకాళి బోనాల పాటలను వింటూ తన్మయత్వం చెందుతున్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాలు, వాటి పూర్వాపరాలను సామాన్య జనానికి సైతం అర్థమయ్యేలా రూపొందించిన ఈ పాటలు అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. పలు ఒగ్గు కథల రూపంలో కూడా వీటిని అందించటం ద్వారా ఈ యాప్ ప్రాచీన కళారూపాలకు సైతం జీవం పోయటం అభినందనీ యం. ఉజ్జయిని మహంకాళి బోనాల సందర్భంగా తమ యాప్‌ను డౌన్‌లోన్ చేసుకోవటం ద్వారా దాన్ని ఆదరించి, ఆశీర్వదించాలని నిర్వాహకుల్లో ఒకరైన ప్రకాశ్ శ్రోతలకు విజ్ఞప్తి చేశారు.

Telugu Folk TM
Music of culture, traditions & joy

నెల గడిచినా జీతాలు లేవు..

- నిధులు రాకపోవడమే కారణం
- ఆగని నెలవారీ చెల్లింపులు...వడ్డీలు
- ఇబ్బందుల్లో వైద్యవిధాన పరిషత్ ఉద్యోగులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగాలకు ఎంపికైనప్పుడు ఆయా క్యాడర్ల వారికీ ఇష్టమైన విభాగాన్ని ఎంచుకునేందుకు ఆప్షన్ ఇస్తారు. ఆ ఆప్షన్ పెట్టే సమయంలో వారికి తెలియదు... అందరితో సమానంగా పని చేసినా తమకు అందరిలా సౌకర్యాలుండవనీ. రాష్ట్ర వైద్యారోగ్యశాఖలోని ఒక విభాగంలో పని చేస్తున్న ఆ ఉద్యోగుల పరిస్థితి అలాంటిది. మిగిలిన విభాగాల్లో అదే క్యాడర్లలో పని చేసే వారికి సమయానికి జీతాలొచ్చినా వారికి రావు. హెల్త్ కార్డులుండవు. పదోన్నతులు ఆలస్యమవుతుంటాయి. అందరి ఆరోగ్యం కోసం అహర్నిశలు పాటుపడే వారు కుంటుపడితే ఇక ఆదుకునే వారి కోసం ఎదురు చూడాల్సిందే. ఏండ్లు గడుస్తున్నా.....పాలకులు హామీలపై హామీలిస్తున్నా వారి సమస్యలు మాత్రమే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా తయారయ్యాయి. రాష్ట్ర వైద్యారోగ్యశాఖలోని వైద్యవిధాన పరిషత్ విభాగం పరిధిలో పని చేసే దాదాపు ఎనిమిది వేల మంది ఉద్యోగుల పరిస్థితి దినదిన గండంగా మారుతున్నది.

ఆ విభాగానికి ఏండ్ల తరబడి ఇంఛార్జి కాలం గడిపారు. ఇటీవల కొత్త కమిషనర్ రావడంతో సమస్యలు తీరుతాయని అంతా భావించారు. ఉద్యోగుల సమస్యలు తీరే మాటేమో గానీ కమిషనర్ కూడా ఆ సమస్యలతోనే కాలం గడపాల్సిన పరిస్థితి వచ్చిందని ఉద్యోగుల్లో చర్చ జరుగుతున్నది. ప్రతి నెలా జీతం కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు వస్తే తప్ప ఇవ్వలేని పరిస్థితి. జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఈ విభాగం పరిధిలోకి వస్తాయి. వీటిలో డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది తదితరులు దాదాపు ఎనిమిది వేల మంది ప్రాథమిక వైద్యానికి మించిన రోగులకు సేవలందిస్తుంటారు. ప్రతి నెలా మిగిలిన వారితో పాటు కాకుండా నిధులు విడుదలై, ఆయా ఆస్పత్రుల సూపరింటెండెంట్ల అనుమతితో జీతాలు పొందాల్సిన పరిస్థితి. దీంతో మిగిలిన వారితో పోలిస్తే వీరికి జీతం చెల్లించేందుకు మరింత కాలయాపన జరుగుతున్నదని చెబుతున్నారు. జూన్ నెలకు సంబంధించిన జీతం జులై ఒకటిన అందాల్సి ఉన్నది. మూడు వారాలు గడిచినప్పటికీ జీతం రాకపోగా, ఎప్పటికీ వస్తుందో అడిగితే సరైన సమాధానం చెప్పే వారే లేరని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు, పీజీలకు సంబంధించిన వేతనం, ఉపకారవేతనాలకు సంబంధించి ఆలస్యం కావడంతో ఆందోళన చెలరేగిన విషయం విదితమే. గతంలోనూ ఇదే రకమైన సమస్య ఉత్పన్నమైనది. పదే పదే సమస్య తలెత్తుతుండటంతో సీరియస్‌గా తీసుకున్న సంబంధిత శాఖ మంత్రి హరీశ్‌రావు ఉన్నతాధికారులను ఉరుకులు పరుగులు పెట్టించారు. ఆలస్యానికి కారణాలను తెలుసుకుని వాటిని సరి చేసి సమయానికి జీతాలు వచ్చేలా చర్యలకు ఆదేశించారు. వైద్య విధాన పరిషత్ విషయంలోనూ మంత్రి జోక్యం చేసుకుంటే సమస్య పరిష్కారమవుతుందని ఉద్యోగులు ఆశిస్తున్నారు. ప్రతి నెలా సమయానికి జీతాలు వచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు నర్సుల పదోన్నతులు, ఉద్యోగులందరికి హెల్త్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు దశల వారీగా పోరాటం చేస్తామని ఇప్పటికే తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రకటించింది. ఉద్యోగుల్లో పెరిగిపోతున్న ఆందోళనను అర్థం చేసుకుని ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

COUNTRY CONDO'S LIMITED

CIN: L63040TG1987PLC007811

Regd. Office: # 8-2-703, Mahogany Complex, Ground Floor, Amrutha Valley, Road No.12, Banjara Hills, Hyderabad – 500 034, Telangana, India
Ph: 91-40-66533618; Email: info@countrycondos.co.in
Website: www.countrycondos.co.in

35వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం మరియు పుస్తక ముగింపు ప్రకటన

1 ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా వీడియో కాన్ఫరెన్సింగ్ ("వీసి")/ఇతర ఆడియో విజువల్ మీన్స్ ("ఏఓవిఎం") ద్వారా కంపెనీ యొక్క ముప్పై ఐదవ వార్షిక సర్వసభ్య సమావేశం (35వ ఏజిఎం) బుధ వారం, 10ఆగష్టు ,2022న మ.02.00గం.లకు నిర్వహించబడును.

2 ఆర్థిక సంవత్సరం 2021-22 కొరకు కంపెనీ యొక్క 35వ ఏజిఎం నోటీసు మరియు వార్షిక రిపోర్టు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలను కంపెనీ/డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో నమోదచేసిన ఇమెయిల్ ఐడిలుగల సభ్యులందరికీ పంపబడినవి. 35వ ఏజిఎం నోటీసు మరియు ఆర్థిక సంవత్సరం 2021-22 కొరకు వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.country condos.co.in పై కూడా లభించును.

3 కటాఫ్ తేది అనగా 29 జులై, 2022 నాటికి ఫిజికల్ రూపంలో లేదా డిమేటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగిన సభ్యులు, సిడిఎస్‌ఎల్ యొక్క రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టం ద్వారా 35వ ఏజిఎం నోటీసులో పేర్కొన్న సాధారణ మరియు ప్రత్యేక వ్యాపారాలపై ఎలక్ట్రానికల్లీ వారి ఓటును వినియోగించవచ్చును. నోటీసు డిస్పాచ్ తరువాత కంపెనీ యొక్క సభ్యునిగా మారినా ఎవరైనా వ్యక్తి, కంపెనీ వెబ్‌సైట్‌లో పేర్కొన్న 'ఇ ఓటింగ్ సూచనల"లో పేర్కొన్నట్లు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.

4 సభ్యులు గమనించాల్సిందేమనగా
(ఎ) వార్షిక రిపోర్టు, 35వ ఏజిఎం నోటీసు మరియు ఇతర పత్రాల యొక్క ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిషన్ 16 జులై, 2022 కాలవ్యవధిలోపు పంపబడినది.
(బి) ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ ఆదివారం, 07 ఆగష్టు, 2022న ఉ.09.00 గం.లకు (ఐఎస్‌టి) ప్రారంభమగును;
(సి) ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ మంగళవారం, 09 ఆగష్టు, 2022న సా.05.00 గం.లకు (ఐఎస్‌టి) ముగియును.
(డి) ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్‌కు సంబంధించి 09 ఆగష్టు, 2022న సా.05.00 గం.ల తరువాత అనుమతి ఉండదు.
(ఇ) 35వ ఏజిఎం నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.countrycondos.co.in మరియు సిడిఎస్‌ఎల్ వెబ్‌సైట్: www.evotingindia.com పై లభించును; మరియు
(ఎఫ్) కటాఫ్ తేది నాటికి మాత్రమే డిపాజిటరీలచే నిర్వహించబడుతున్న సభ్యుల రిజిస్టర్ లేదా బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేరు రికార్డు కాబడిన వ్యక్తికి ఇ-ఓటింగ్ సదుపాయాన్ని పొందుటకు అనుమతి ఉంటుంది.
(జి) ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏవేని ప్రశ్నలు లేదా సమస్యల విషయంలో, తరచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఎక్యూస్) మరియు హెల్ప్ సెక్షన్ క్రింద www.evotingindia. com వద్ద లభించు ఇ-ఓటింగ్ మ్యానువల్స్‌ను మీరు పరిశీలించండి లేదా help desk.evoting@cdslindia.com కుఈమెయిల్ చేయండి లేదా ఎలక్ట్రానిక్ ఓటింగ్‌కు సంబంధించిన సాధకబాధకలను పరిష్కారించుటకు సంప్రదించండి: శ్రీ.రాకేష్ దల్వీ, మేనేజర్, ఏ వింగ్, 25వ అంతస్తు, మారథాన్ ఫ్యూచరెక్స్, మఫత్‌లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్ ఎం జోషి మార్గ్, లొయర్ ప్యారెల్ (ఈ), ముంబయి-400013 వారిని కూడా సంప్రదించవచ్చు లేదా కాల్ చేయండి: 18002005533.

5. వర్తించు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015, ఏదేని ఉన్నచో మరియు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 91ను మరియు అందులో పేర్కొన్న రూల్స్‌ననుసరించి కంపెనీ యొక్క ఈక్విటీ వాటాల కొరకు సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు 06 ఆగష్టు, 2022 నుండి 10 ఆగష్టు, 2022 వరకు (రెండు రోజులతో సహా) మూసియుండును.

For COUNTRY CONDO'S LIMITED
సం/-
లక్ష్మీకాంత్ జఖోటియా
కంపెనీ సెక్రటరీ & కంప్లియన్స్ ఆఫీసర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 17 జులై, 2022

pnb Housing Finance Limited

కార్పొరేట్ కార్యాలయం:9వ ఫ్లోర్, అంత్రిక్ష్ భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ - 110001, ఫోన్స్ :- 011-23357171 , 23357172, 23705414,

పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 4వ ఫ్లోర్, హార్లీ దేవిడ్సన్ షోరూమ్, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034.

తేదినాటికి సవరించిన సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ (1)తో చదవగల సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క చాప్టర్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

మేము, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క చాప్టర్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట 'పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్' పేర్కొనడును) జారీచేసింది. వాయిదాలు/ వడ్డీని చెల్లించని కారణంగా ఆర్‌బిఐ/ నేషనల్ హౌసింగ్ బ్యాంక్ గైడ్‌లైన్స్ ప్రకారం నాన్-ఫర్మామింగ్ (ఎన్‌పిఏ) అసెట్స్‌గా మీ ఖాతా వర్గీకరించబడినందున దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/ హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండ్ నోటీసు జారీచేయబడినది. వాటి విషయాలలో అసలు వాయిదాలు, వడ్డీని చెల్లించుటలో మీరు డిఫాల్ట్ అయినారు. తదుపరిగా, కారణాలతో, మీరు డిమాండ్ నోటీసును స్వీకరించుటలో తప్పించుకుంటున్నందున సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద కూడా డిమాండ్ నోటీసును ఈ ప్రచురణ చేస్తున్నాం. తాజా వడ్డీ మరియు చార్జీలతోపాటుగా పై పేర్కొన్న మొత్తాలను ఈ డిమాండ్ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల వ్యవధిలోపు పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ వారికి చెల్లించుటకు మీమ్మల్ని కోరుతున్నాం, విఫలం చెందితే రుణగ్రహీతలు/ హామీదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనంలోకి తీసుకొనుటతోసహా సెక్యూర్డు అసెట్స్ యొక్క అన్ని లేదా ఏదేని ఒక లేదా మరిన్నింటిపై సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) యొక్క నియమాలతో అన్ని లేదా ఏదేని అవసరమైన చర్య/ చర్యలు పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ చేపట్టును. పబ్లిక్ లేదా ప్రైవేట్ ట్రిటీ నుండి టెండరు, బహిరంగ వేలం ద్వారా, కోటేషన్లు ఆహ్వానించుట ద్వారా సెక్యూర్డు అసెట్స్ అమ్మకం నోటీసు ప్రచురణ తేది నాటికి మాత్రమే పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్‌చే వెచ్చించిన అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా బాకీపడిన పూర్తి బకాయిలను మీ టెండరు/ చెల్లించుటకు కోరుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాల క్రింద మీ శ్రద్ధను ఆహ్వానిస్తున్నారు. పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్‌చే వెచ్చించిన ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా బాకీపడిన బకాయిల పూర్తి మొత్తాలను పబ్లిక్ లేదా ప్రైవేట్ ట్రిటీ ద్వారా నుండి బహిరంగ వేలం, కోటేషన్లు, టెండర్లు ఆహ్వానించుట ద్వారా సెక్యూర్డు ఆస్తుల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా చెల్లించనట్లయితే, ఆ తరువాత సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి మీకు అధికారం ఉండదని దయచేసి గమనించగలరు.
తదుపరిగా, పై పేర్కొన్న సెక్యూర్డు అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఏదేని రూపంలో బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద మీరు నిషేధించబడినారు.

క్ర. సం.	బ్రాంచి	రుణ ఖాతా నెం.	రుణగ్రహీత మరియు సహా-రుణగ్రహీత(ల) పేరు/ చిరునామా	హామీదారుల పేరు & చిరునామా	తాకట్టుపెట్టిన ఆస్తి(లు)	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేది నాటికి బాకీపడిన మొత్తం
1	బంజారా హిల్స్	HOU/HYD/ 0817/420727	"Mr./Ms. డిఆర్‌కెఎన్ మూర్తి,ఇంటి నెం.30-1083, వినాయక నగర్, డిఎంఇటి దగ్గర, మల్కాజ్‌గిరి,హైదాబాద్, తెలంగాణ-500 047, ఇండియా, శ్రీ గాయత్రీ ట్రేడర్స్, 24-413/జి-1, విమలాదేవీ నగర్, మల్కాజ్‌గిరి,హైదాబాద్, తెలంగాణ-500 047, ఇండియా,Mr./Ms. దివాకర్ల భాస్కర్ రావు,ఇంటి నెం.30-1083, వినాయక నగర్, డిఎంఇటి దగ్గర, మల్కాజ్‌గిరి,హైదాబాద్, తెలంగాణ-500 047, ఇండియా,Mr./Ms. శ్రీ గాయత్రీ ట్రేడర్స్, శ్రీ గాయత్రీ ట్రేడర్స్, 24-413/జి-1, విమలాదేవీ నగర్,మల్కాజ్‌గిరి,హైదాబాద్, తెలంగాణ-500 047, ఇండియా."	వర్తించదు	ఫ్లాట్ నెం.50 దక్షిణ భాగం ఎస్ఐ,డిఇ మరియు 51 ఉత్తర భాగం, సర్వే నెం.213 214 మరియు 215 వైపునకు,సాయి నివాస్ నగర్, నాగారం గ్రామం, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500 083.	14/06/2022	రూ.31,62,599.60/- (రూపాయలు ముప్పై ఒక లక్షల అరవై రెండు వేల ఐదు వందల తొంభై తొమ్మిది మరియు అరవై పైసలు మాత్రమే)
2	బంజారా హిల్స్	HOU/HYD/ 0121/850825	"Mr. ఠాకూర్ సుమేర్ సింగ్, శ్రీమతి ఠాకూర్ వీణ, ఇంటి నెం.30 658/1ఎ, చంద్రగిరి కాలనీ, ప్రత్యామ్నాయ నెం.9848865012, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500 056."	వర్తించదు	ఫ్లాట్ నెం.405, 3వ అంతస్తు, ఎం నెం. 30 266/25/29, పరిమల ఎన్‌క్లేవ్, రామగుండం టవర్స్, ఫ్లాట్ నెంబర్లు 25/1, 25/2, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500 080.	14/06/2022	రూ.15,92,208.36/- (రూపాయలు పదిహేను లక్షల తొంభై రెండు వేల రెండు వందల ఎనిమిది మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే)

ప్రదేశం :హైదరాబాద్, తేది:18-07-2022 సం/- (అధీకృత అధికారి) పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్